క్లుప్తంగా

రేపు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నాగాయలంక:స్థానిక మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ భోగాది రాఘ వారాణి అధ్యక్షతన మధ్యాహ్నం 2 గంటలకు జరిగే సమావేశంలో 21 శాఖల పనితీరుపై సమీక్ష జరుగుతుందని సంబంధిత మండల స్థాయి అధికారులు, ఉద్యోగులు విధిగా హాజ రుకావాలని ఆదేశించారు.

24న కేడీసీసీ బ్యాంకు నూతన భవనం ప్రారంభం

నాగాయలంక: మండల కేంద్రం నాగాయలం కలో రూ.1.06 కోట్ల వ్యయంతో నిర్మించిన కృ ష్ణాజిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు బ్రాం చి నూతన భవనాన్ని ఈ నెల 24వ తేదీ ఉదయం 11.49 గంటలకు ప్రారంభిస్తున్నట్లు బ్రాంచి చీఫ్ మేనేజర్ చింతలపూడి మధు బాబు సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ భవన నిర్మాణానికి గత ఏడాది జనవరి 28న శంకుస్థాపన చేశారు. అవనిగడ్డ శాసనసభ్యుడు సింహాద్రి రమేష్‌బాబు భవనాన్ని ప్రారంభి స్తారు. ఈ సందర్భంగా జరిగే సభకు కేడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి అధ్య క్షత వహిస్తారు. కేడీసీసీ బ్యాంకు జనరల్ మేనేజర్ బీఎల్ చంద్రశేఖర్, ఇతర జిల్లా అధి కారులు, పర్సన్ ఇన్‌చార్జి కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొంటారు.

నేడు హంసలదీవిలో సామూహిక సత్యదేవుని వ్రతాలు

కోడూరు: భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్క రించుకుని హంసలదీవిలో మంగళవారం 1008 మంది దంపతులతో సామూహిక సత్యదేవుని వ్రతాలను నిర్వహించనున్నట్లు విశ్వశాంతి యాగ మహోత్సవ కమిటీ అధ్యక్షుడు మోపిదేవి చక్రవర్తి సోమవారం తెలిపారు. గ్రామంలో వేణుగోపాలుడి ఆలయ సమీపంలో టీటీడీ వేద పాఠశాల వేద పండితులు, విద్యార్థుల పర్యవేక్ష ణలో వ్రత పూజలు జరుగుతాయన్నారు. ఉదయం 10 గంటల నుంచి కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, అనంతరం మురళీ కోలాటం, భక్తులకు మహా అన్నసమారాధన నిర్వహించనున్నట్లు చక్రవర్తి చెప్పారు.

ప్రతి పౌరుడు ఓటు హక్కు వినియోగించుకోవాలి

మోపిదేవి: 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసీల్దార్ మేడపాటి శ్రీవిద్య సూచించారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి మోపిదేవి ప్రధాన గుడి సెంటర్ వరకు సోమవారం ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీఎల్‌ఓలు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

55 బహుమతులు గెల్చుకున్న చిన్నారులు




కమ్మనమోలు(నాగాయలంక): మండల పరి షత్, మండల విద్యాకుటుంబం ఆధ్వర్యంలో ముగిసిన నాగాయలంక మండలస్థాయి విద్యార్థులు, ఉపాధ్యాయుల వార్షిక క్రీడల పోటీల్లో మండలంలోని కమ్మనమోలు మం డల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల బాలలు 55 బహుమతులు సాధించినట్లు పాఠ శాల హెచ్‌ఎం మాచర్ల రజని సోమవారం తెలిపారు. క్విజ్‌లో 18, టాలెంట్ టెస్ట్‌లో 11, స్పెల్.బిలో 11, ఓరల్ మ్యాథ్స్‌లో 9, ఇతరత్రా ఆరు బహుమతులు సాధించినట్లు ఆమె చెప్పారు. మండలంలోనే అత్యధికంగా బహు మతులు తమ బాలలు సాధించడంపై హెచ్ ఎం, పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

రైతు కుటుంబానికి పీఏసీఎస్ ఆర్థిక సహాయం

మాజేరు(చల్లపల్లి): రైతు కుటుంబానికి పీఏసీ ఎస్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేశారు. కొత్తమాజేరుకు చెందిన పీఏసీఎస్ మాజీ అధ్య క్షుడు, సొసైటీ సభ్య రైతు యార్లగడ్డ రామలిం గయ్య (85) ఇటీవల మృతి చెందారు. ఆయన మట్టి ఖర్చుల నిమిత్తం సొసైటీ తరఫున సోమవారం వారి కుటుంబ సభ్యులకు సొసైటీ చైర్మన్ అరజా శివశంకర్ రూ.10 వేలు అందజే శారు. కార్యక్రమంలో సొసైటీ సీఈఓ ఎస్ఎస్ చక్రపాణి, పర్సన్లు మోతుకూరి నాగమల్లేశ్వర రావు, పల్లి కోటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

సత్యదేవుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం




గుడ్లవల్లేరు: రెండో అన్నవరంగా ప్రసిద్ధిగాంచిన గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామి వివిధ రకాల పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత స్వామికి వేద పండితులు విశేషాభిషే కాలు నిర్వహించారు. స్వామిని దర్శించుకునేం దుకు భక్తులు బారులు తీరారు. ఆలయ ప్రాం గణంలో హోమాలు వేద పండితులు చేపట్టారు.

ప్రజల ముంగిటకు వైద్య సేవలు

- వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు...ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా ఇంటి వద్దకే వైద్యులు
- పెడన నియోజకవర్గంలో 42 హెల్త్ క్లినిక్‌లు మంజూరు
- ఒక్కో క్లినిక్ నూతన భవన నిర్మాణానికి రూ.17.50 లక్షలు కేటాయింపు
- 42 క్లినిక్‌ల నిర్మాణానికి రూ.7.35 కోట్లు
- నాడు నేడుతో పీహెచ్‌సీలు అభివృద్ధి
- పెడన పట్టణంలో రూ.కోటితో యూపీహెచ్‌సీ నిర్మాణం



పెడన పట్టణంలో కోటి రూపాయలతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటరు



పెడన: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రతి పేదవాడికీ కార్పొరేట్ స్థాయిలో వైద్యం అం దించాలనే లక్ష్యంతో పాటు క్షేత్రస్థాయిలో కూడా వైద్య సేవలను చేరువ చేసింది. గతంలో వైద్య సేవ లను పొందాలంటే మండల కేంద్రానికో లేదా పక్క మండలానికో, జిల్లా కేంద్రానికో, ఇతర జిల్లాలకు పోవాల్సిన పరిస్థితి నెలకొని ఉండేది. ఆ పరిస్థితిని అధిగమించి మండలంలోనే గ్రామ సమీపంలో వైఎ స్సార్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేయడమే కాకుం డా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్యులు కూడా ఇంటింటికీ వెళ్లి వైద్య సేవలను అందించేలా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయడానికి పెడన నియోజకవర్గంలో 42 వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను మంజూరు చేసింది. ఒక్కో క్లినిక్ నిర్మాణానికి రూ.17.50 లక్షలు చొప్పున 42 వైఎస్సార్ క్లినిక్‌లకు రూ.7.35 కోట్లు కేటాయించింది.

- పెడన మండలంలో 15 వైఎస్సార్ క్లినిక్‌లు మం జూరవగా రూ.2.62 కోట్లు కేటాయించారు. గురువిందగుంట, పుల్లపాడులలో ఇప్పటికే హెల్త్ క్లినిక్‌లు నిర్మాణం పూర్తి చేసుకుని సేవలందిస్తుం డగా మరో మూడు ఫినిషింగ్ దశలో ఉన్నాయి. మిగిలినవి నిర్మాణాల్లో ఉన్నాయి.
- గూడూరు మండలంలో 8 మంజూరవగా ఒక్కో దానికి రూ.17.50 లక్షలు చొప్పున మొత్తం:1.40 కోట్లు కేటాయించారు. నిర్మాణంలో ఉన్నాయి.
- కృత్తివెన్ను మండలంలో 10 మంజూరవగా ఒక్కోదానికి రూ.17.50 లక్షల చొప్పున రూ.1.75 కోట్లు కేటాయిం చారు. అవి వివిధ దశలలో నిర్మాణం లో ఉన్నాయి.
- బంటుమిల్లి మండ లంలో 9 మంజూరవగా ఒక్కో క్లినిక్‌కు రూ.17.50 లక్షల చొప్పున రూ.1.57 కోట్లు కేటాయించారు. కంచడంలో నిర్మాణం పూర్తి చేసుకోగా మిగిలినవి వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయి.

పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు

ప్రభుత్వం పెడన అర్బన్ హెల్త్ సెంటరును కోటి రూపాయలతో నిర్మించి అందుబాటులోకి తీసు కువచ్చింది. 14 రకాల రక్త పరీక్షలతో పాటు 78 రకాల మందులను అందుబాటులో ఉంచింది. వైద్య సిబ్బంది కొరతను అధిగమించి రోగులకు అందుబాటులో ఉంచేలా అధికారులు చర్యలు తీసు కుంటున్నారు.

- పెడన పీహెచ్‌సీని నాడు నేడు కింద రూ.13 లక్షలతో అభివృద్ధి చేశారు. ఆసుపత్రి ఆవరణలో నూతనంగా భవనం నిర్మించడానికి రూ.50 లక్షలు మంజూరు చేశారు. వైద్యులు హెల్త్ క్యాంపులు నిర్వ హిస్తూ వారంలో నాలుగైదు గ్రామాలను సంద ర్శిస్తూ వైద్య సేవలను అందజేస్తున్నారు.
- పెడన మండలం చేవెండ్ర పీహెచ్‌సీకి నాడు నేడు కింద రూ.27 లక్షలు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేశారు.
- గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం నిర్మాణం చేసుకుని అందుబాటులోకి వచ్చింది. నాబార్డు నిధులు రూ.4 కోట్లు, రూ.40 లక్షలు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రావడంతో ఈ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అభివృ ద్ధి చేసి అత్యాధునికమైన పరికరాలను ఏర్పాటు చేశారు. మల్లవోలు పీహెచ్‌సీలో నాడు నేడు నిధులు రూ.32 లక్షలతో ఆసుపత్రి మరమ్మతులు చేయించి ఆధునీకరించడమే కాకుండా సీసీ రోడ్డు నిర్మించారు.



పెడన మండలం పుల్లపాడు వైఎస్సార్ హెల్త్ క్లినిక్

- కృత్తివెన్ను మండలంలోని కృత్తివెన్ను, చినపాం డ్రాక పీహెచ్‌సీలను నాడు నేడు నిధులు రూ.20 లక్షలతో మరమ్మతులు చేయించడంతో పాటు పలు అభివృద్ధి పనులు చేశారు.
- బంటుమిల్లి మండలంలోని బంటుమిల్లి, పెదతు మ్మిడి పీహెచ్‌సీలను నాడు నేడు నిధులు రూ.20 లక్షలతో అభివృద్ధి చేశారు. ఆయా వైద్యశాలల్లో సిబ్బందిని అందుబాటులో ఉంచడమే కాకుండా రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అం దజేస్తున్నారు. వైద్యాధికారులు నెలలో ఒక గ్రామాన్ని రెండుసార్లు సందర్శించేలా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను తీసుకువచ్చారు. ఇవే కాకుండా 104 వాహనాన్ని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేసి సంచార వైద్యశాల ద్వారా గ్రామ గ్రామంలో అత్యవసర సేవలను అం దజేస్తున్నారు.

వలంటీర్ల సేవలకు వందనాలు

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేర్ని కిట్టు



సేవా పతకం పొందిన వలంటీర్‌ను సన్మానించి అభినందిస్తున్న పేర్ని కిట్టు తదితరులు

కోనేరుసెంటర్: గ్రామాల్లో వలంటీర్ల సేవలు అభినం దనీయమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేర్ని కిట్టు కొనియాడారు. బందరు మం డలం తాళ్లపాలెం గ్రామంలో సోమవారం వలంటీర్ల అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కిట్టు ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రభుత్వం తరఫున సేవా వజ్రం, సేవారత్న, సేవా మిత్ర పథకాలు పొందిన వలంటీర్లను ఘనంగా సన్మా నించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు వలంటీర్లు అందిస్తున్న సేవలు నిరుపమాన మన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని ప్రజ లకు చేరువ చేయడంలో వలంటీర్ల పాత్ర కొనియాడద గిందన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీ నూరు శాతం పెన్ష న్లను పంపిణీ చేస్తున్న ఘనత వలంటీర్లకే దక్కుతుం దన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వాలిశెట్టి రవిశంకర్, కానూరు పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రీకాకుళపు నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేడు వలంటీర్లకు సేవా పురస్కారాల ప్రదానం

అవనిగడ్డ: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు మండలం లోని వలంటీర్లకు సేవా పురస్కారాలు అందజేసే కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో మరియాదేవి తెలిపారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు ముఖ్యఅ తిథిగా పాల్గొనే ఈ కార్యక్రమంలో వలంటీర్లందరూ పాల్గొనాలని ఎంపీడీవో కోరారు.

నాగాయలంకలో నేడు వలంటీర్లకు పురస్కారాల ప్రదానం

నాగాయలంక: మండలంలో విశిష్ట సేవలు అందిం చిన వలంటీర్లకు ప్రభుత్వం ప్రకటించిన సేవావజ్ర, సేవామిత్ర, సేవారత్న అవార్డుల పురస్కార వేడుకను మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ చతుర్వే దుల శ్రీనివాస్ సోమవారం తెలిపారు. రేమాలవా రిపాలెంలోని నాగాయలంక మార్కెట్ యార్డు ఆవర ణలో ఉదయం 10గంటలకు జరిగే కార్యక్రమంలో అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు చేతులమీ దుగా వలంటీర్లకు అవార్డులు అందిస్తామని చెప్పారు. వలంటీర్లు, సంబంధిత ఉద్యోగులు సకాలంలో హాజ రుకావాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్‌సీసీ–సీ సర్టిఫికెట్ విద్యార్థులకు వీడ్కోలు సభ



మాట్లాడుతున్న ఎన్‌సీసీ అధికారి రామశేఖర రెడ్డి

కోనేరుసెంటర్: కృష్ణా విశ్వవిద్యాలయంలో ఎన్‌సీసీ -సీ సర్టిఫికెట్ ప్రాక్టికల్ పరీక్షలు ముగించుకుని ఈ నెల 25 న థియరీ పరీక్షలకు హాజరవుతున్న విద్యా ర్థులకు ఎన్‌సీసీ -బి సర్టిఫికెట్ విద్యార్థులు సోమవారం వీడ్కోలు సభ నిర్వహించారు. కార్యక్ర మంలో పాల్గొన్న కృష్ణా విశ్వ విద్యాలయ అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ డి.రామశేఖర్ రెడ్డి మాట్లా డుతూ విశ్వవిద్యాలయంలో 108 మంది ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు, ఫార్మసీ కళాశాల విద్యార్థులు ఎన్‌సీసీ లో శిక్షణ పొందుతున్నారన్నారు. 40 మంది విద్యార్థులు మొదటి సంవత్సరంలో ఉండగా, 25 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలో, 43 మం ది విద్యార్థులు తృతీయ సంవత్సరంలో ఉన్నార న్నారు. యూనివర్సిటీలో ఎన్‌సీసీ విభాగం స్థాపించిన తరువాత మొదటి ఎన్‌సీసీ – సీ సర్టిఫికెట్ విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షలు ఇటీవలే పూర్తి చేసుకుని ఈ నెల 25 న నిర్వహించనున్న థియరీ పరీక్షలకు హాజరుకాను న్నారని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. విజయకుమారి మాట్లాడుతూ ఎన్‌సీసీ -సీ సర్టిఫికెట్ ప్రాక్టికల్ పరీక్షలు ముగించుకుని థియరీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. యూనివర్సిటీ లో ఎన్‌సీసీ విభాగాన్ని అన్ని విధాలా ముందుకు తీసుకువెళ్తున్న యూనివర్సిటీ ఎన్‌సీసీ విభాగం కృషిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్ర మంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆహూ తులను అలరించాయి.

ఉపాధ్యాయ జీవితం ఆదర్శనీయం



విశ్రాంత హెచ్‌ఎం ఆంజనేయశాస్త్రి దంపతులను సత్కరించిన పూర్వ విద్యార్థులు

పమిడిముక్కల: ఉపాధ్యాయ జీవితం ఎంతో ఆదర్శనీయమైనదని, ఉదాత్తమైనదని హైదరా బాద్‌కు చెందిన రచయిత, కవి తంగిరాల చక్రవర్తి అన్నారు. మండలంలోని కూడేరు గ్రామంలో ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి దేవ స్థానంలో విశ్రాంత హెచ్‌ఎం పసుమర్తి ఆంజ నేయశాస్త్రి, శారదా విశాలాక్షి దంపతులకు సోమవారం పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సహస్ర చంద్రదర్శన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పసుమర్తి శ్రీనివాస్, నవులూరి ఉమాభారతి ప్రసాద్, అగస్త్యరాజు మురళీకృష్ణ పాల్గొన్నారు.

సేవావజ్ర ఒకరు... సేవారత్న ఐదుగురు

పురస్కారాలకు ఎంపికైన వలంటీర్లు

పెడన: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వలంటీర్ల సేవ లను గుర్తించి వారికి నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలు, ధ్రువీకరణ పత్రాలను ప్రతి సం వత్సరం ఇస్తూ వస్తోంది. ఈ ఏడాది పెడన పుర పాలక సంఘంలో సేవా వజ్ర ఒకరికి, సేవా రత్న ఐదుగురికి, సేవా మిత్ర 183 మందికి ఇవ్వను న్నారని ఇన్‌చార్జి కమిషనర్ వి.ఏసుబాబు తెలి పారు. సేవావజ్రకు ఒకటో సచివాలయానికి చెం దిన ఊటుకూరి చౌడేశ్వరి, సేవారత్నలకు ఇదే సచివాలయానికి చెందిన వైఎస్‌వీఎస్‌పీ చందు,



సేవావజ్రకు ఎంపికైన వలంటీర్ చౌడేశ్వరి

కానూరు నగర్ వీవర్స్ కాలనీ సచివాలయానికి చెందిన జోగి శంకరరావు, మచిలీపట్నం రోడ్డు సచి వాలయం పరిధిలోని షేక్ హసీనాబేగం, గాంధీన గర్‌కు చెందిన బోడిపోగు సుశీల, కొత్తపేటకు చెందిన సాలా భాగ్యరత్న కుమారి ఎంపికయ్యారని తెలిపారు. వీరికి త్వరలోనే నగదు బహుమతులతో పాటు పుర స్కారాలను అందజేయనున్నట్లు ఏసుబాబు అన్నారు.

సారా తయారీ కేంద్రంపై ఎస్ఈబీ దాడులు



నాటు సారా కలిగి ఉన్న బ్రహ్మంను పట్టుకున్న ఎస్ఈబీ అధికారులు

గూడూరు: మండలంలోని కప్పలదొడ్డి శివార్లలో నాటు సారా స్థావరంపై మచిలీపట్నం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(ఎస్ఈబీ) అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. సీఐ జి.సత్య నారాయణ ఆధ్వర్యంలో ఎస్ఐలు రాజశేఖర్, స్వామిరెడ్డి సిబ్బందితో నిర్వహించిన దాడుల్లో పోలగాని వీర వెంకట బ్రహ్మం నుంచి 6 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఇన్‌స్పెక్టర్ సత్య నారాయణ తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు చెప్పారు.

రూ.5 లక్షల జెడ్పీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం



సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ రత్నకుమారి, సర్పంచ్ సుబ్రహ్మణ్యం

కృత్తివెన్ను: జిల్లా పరిషత్ నిధులతో లక్ష్మీపురం ఉన్నత పాఠశాలకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు జెడ్పీ టీసీ మైల రత్నకుమారి తెలి పారు. రోడ్డు నిర్మాణ పను లను సోమవారం ఆమె సర్పంచ్ పులగం సుబ్రమ ణ్యంతో కలసి పరిశీలిం చారు. జగనన్న పాలన సంక్షే మంతో పాటు అభివృద్ధే ధ్యేయంగా సాగుతోందని, ప్రజలంతా ఈ విషయాలను గమనించి మరోసారి ముఖ్యమంత్రిగా జగనన్నను ఆశీర్వదించాలని ఆమె కోరారు. పాఠశాలను చేరేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్న నేపథ్యంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక సూచ నలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టామని దీనికి గాను రూ.5 లక్షలు మంజూరు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.

కనులపండువగా సీతారామ విగ్రహ ప్రతిష్ఠ



ఆలయంలో కొలువుదీరిన స్వామివార్లు



భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయం

గూడూరు: మండలంలోని ఆకులమన్నాడు శివారు కప్పలదొడ్డిపాలెంలో నూతనంగా నిర్మించిన సీతా రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ సోమవారం కనుల పండువగా సాగింది. గ్రామంలో శిథిలావస్థకు చేరు కున్న ఆలయం స్థానంలో నూతన ఆలయాన్ని నిర్మించారు. ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం లో భాగంగా సీతారామలక్ష్మణ స్వామి వార్ల విగ్రహా లను సంప్రదాయబద్ధంగా ప్రతిష్ఠించారు. ధ్వజస్తం భ ప్రతిష్ఠ కూడా నిర్వహించారు.

వైభవంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం



ప్రత్యేక అలంకరణలో వీరబ్రహ్మేంద్ర స్వామి



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు

చల్లపల్లి: కాలజ్ఞాన ప్రదాత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కల్యాణ మహోత్స వాలు వైభవంగా జరి గాయి. స్థానిక తహసీ ల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న వీరబ్ర హ్మేంద్ర స్వామి వారి దేవాలయంలో సోమవారం మండల విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆలయ 46వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కమిటీ పెద్దల పర్యవేక్షణలో వేద పండితులతో ఆలయ ప్రాంగణంలో వీరబ్రహ్మేంద్ర స్వామి -గోవిం దమాంబల కల్యాణ మహోత్సవం కనులపండు వగా నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. దాదాపు రెండు వేల మంది భక్తులకు అన్నసమారా ధన చేశారు. సంఘ అధ్యక్షుడు శామీరుపేట సాయి బాబు, ప్రధాన కార్యదర్శి నడకుదురు లీలా బ్రహ్మేంద్ర, కేశనకుర్తి శరత్‌బాబు, అడ్డాడ ప్రసాద్ బాబు, అయ్యంకి నాగ బ్రహ్మచారి తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ట



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న డెప్యూటీ మేయర్ శీలం భారతి, బాబ్జి దంపతులు

కోనేరుసెంటర్: బందరు మండలం పెదకరగ్ర హారం గ్రామంలో ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమాన్ని డెప్యూటీ మేయర్ శీలం భారతి, బాబ్జి దంపతులు ప్రత్యేక పూజలు జరిపించి నిర్వహిం చారు. నగర మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, డెప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి, మాజీ డెప్యూటీ మేయర్ లంక సూరిబాబు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మేకల సుబ్బన్న, ఆలయ కమిటీ అధ్యక్షుడు బొర్రా నరేష్ తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తు లకు అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్రమానికి పెదకరగ్రహారంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కొత్త ఓటర్ల చేర్పుల విషయంలో జాగ్రత్తలు తీసుకోండి



బీఎల్‌వోల సమావేశంలో మాట్లాడుతున్న డెప్యూటీ కలెక్టర్ పద్మావతి

పెడన: అర్హులైన వారుంటే వారిని ఓటర్ల జాబితాలో చేర్పించడానికి వారి చిరునామా తదితర విషయాలు కచ్చితంగా ఉన్నాయనుకుంటేనే వారిని చేర్పించాలని డెప్యూటీ కలెక్టర్ పద్మావతి అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో బీఎల్‌వో లతో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ బూత్‌లు సక్రమంగా అన్ని వసతులతో ఉన్నదీ లేనిది క్రాస్ చెక్ చేసుకుంటూ ఉండాలని, వికలాంగులు ఎక్కడా నికి వీలుగా ర్యాంపులు ఉన్నదీ లేనిది, వెలుతురు సక్రమంగా ఉందా లేదా కూడా చూడాలన్నారు. ఆయా పోలింగ్ బూత్‌ల స్థితిగతులు పూర్తిగా బూత్‌లెవల్ అధికారులదేనని, ఏమైనా తేడా ఉంటే తక్షణం వాటి పరిస్థితి తెలియజేయాలన్నారు. కొత్త ఓటర్ల విషయంలో ఒకటికి రెండు సార్లు పునఃపరిశీ లన చేసిన పిమ్మట చేర్చాలన్నారు. సమావేశంలో తహసీల్దారు రాంబాబు, ఇన్‌చార్జి కమిషనర్ ఏసు బాబు, ఎంపీడీవో రెడ్డయ్య, ఎన్నికల డీటీ కల్పన, ఆర్‌ఐ మణికుమార్, బీఎల్‌వోలున్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ముగ్గురు బాలికలు ఎంపిక





సుజాత, వైష్ణవి(తలగడదీవి) జాహ్నవి(నాగాయలంక)

నాగాయలంక: రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మండ లంలోని నాగాయలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ప్లస్ విద్యార్థిని కొక్కిలిగడ్డ జాహ్నవి, తలగడదీ విలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి నులు కొక్కిలిగడ్డ సుజాత, కొక్కిలిగడ్డ వైష్ణవి ఎం పికయ్యారు. కృష్ణాజిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో అండర్-16 విభాగంలో ఈనెల 18వ తేదీన అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ ఎంపి కలు జరిగాయని హెచ్‌ఎంలు బండ్రెడ్డి శివరామప్ర సాద్, కె.శాంతకుమారి సోమవారం తెలిపారు. ఈనెల 21, 22, 23 తేదీల్లో గుంటూరు జిల్లా సత్తెన పల్లిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ క్రీడాకారి ణులు పాల్గొంటారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన బాలి కలను, శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్‌లు గాజుల లక్ష్మీ ప్రసాద్, కోసూరు పూర్ణచంద్రరావు, హెచ్‌వీ సుబ్బారావులను ప్రజా ప్రతినిధులు, ఆయా పాఠ శాలల సిబ్బంది అభినందించారు.

కోర్టు భవన నిర్మాణానికి స్థలం కేటాయిస్తాం



ఉయ్యూరులో న్యాయవాదులతో మంత్రి జోగి రమేష్

ఉయ్యూరు: కోర్టు నూతన భవన నిర్మాణానికి స్థలం కేటాయించేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ తెలిపారు. ఉయ్యూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రి జోగి రమేష్‌తో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వ హించారు. న్యాయవాదులు మంత్రి రమేష్‌ను సత్క రించారు. కోర్టు భవన నిర్మాణ సమస్యను విన్నవిం చారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ.. ఉయ్యూరులో జూనియర్ సివిల్ కోర్టు అద్దె భవనంలో నిర్వహించటంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. న్యాయవాదులు కోరినట్లుగా కోర్టు భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయింపునకు కృషి చేస్తామ న్నారు. న్యాయవాదుల పట్ల ప్రభుత్వం సానుకూలం గా ఉంటుందన్నారు. బార్ అసోసియేషన్ భవనాన్ని నిర్మిస్తామన్నారు.